శివాలయాలల్లో కార్తీక శోభ

- కనులపండువగా మహాకుంభాభిషేకం
- కుంభాభిషేకంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రా, మాజీ మంత్రి శిద్దా



కలశకుంభాభిషేకంలో ఎమ్మెల్యే బుర్రా, నాయకులు



శతచండీహోమ పూజల్లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

పామూరు: స్థానిక వాసవీమాత ఆలయంలో మహాకుంభాభిషేకం సోమవారం వైభవంగా నిర్వహించారు. రుత్వికులు తులసీనాథ్, కృష్ణసుమంత్‌తో పాటు పలువురు అర్చకులు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా మహాకుంభాభిషేకం, శతచండీ హోమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం వాసవీమాత గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది. పూజల్లో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ యేల్చూరి బాలకొండలరావు, శేగు క్రిష్ణయ్య, దరిశి మస్తాన్‌రావుల ఆధ్వర్యంలో వారికి వేద ఆశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో విశ్వనాథుని సత్యనారాయణ, యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ దరిశి రాము, కొత్తూరి రవి, పబ్బతి సూరి, మంచికంటి మధు, దరిశి సుబ్రమణ్యం ఉన్నారు.

వెలిగండ్ల: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని కంకణంపాడు, వెదుళ్లచెరువు తదితర గ్రామాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వెదుళ్లచెరువు ఈశ్వరమ్మతల్లి ఆలయంలో తెల్లవారుజామున 4గంటల నుంచే భక్తులు దీపాలు వెలిగించారు. శ్రీసురభి వెంకటేశ్వర్లు పంతులు అభిషేక కార్యక్రమాలు విశేష పూజలు నిర్వహించారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, గుంటక వెంకట రమణమ్మ అభిషేకాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కంకణంపాడు శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పామూరు: కార్తీక పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక వల్లీ సమేత భుజంగేశ్వరస్వామి ఆలయంలో భుజంగేశ్వరస్వామికి ఏకాదశ రుద్రాభిషేకం, వల్లీ అమ్మవారికి కుంకుమపూజ నిర్వహించగా మహిళలు కార్తీకదీపాలు వెలిగించారు. స్థానిక మదన వేణుగోపాలస్వామి, వరదరాజస్వామి, రమాసమేత వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయం, అయ్యప్ప ఆలయంతో పాటు అష్టాదశ శక్తిపీఠం, ద్వాదశజ్యోతిర్లింగాల ఆలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, బొట్లగూడూరులోని కామాక్షీ సమేత రామలింగేశ్వరస్వామి, దాదిరెడ్డిపల్లెలోని పార్వతీ సమేత నీలకంఠేశ్వరస్వామి, పడమటి కట్టకిందపల్లెలోని శ్యామలా కామాక్షి సమేత మల్లేశ్వరస్వామి, మోపాడు పంచాయతీ పరిధిలోని గొంది మల్లేశ్వరస్వామి, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

కనిగిరి రూరల్: కార్తీక సోమవారం, కార్తీక పౌర్ణమి ఒకే రోజు రావడంతో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక సాయిబాబా దేవస్థానం, కొండకింద శివాలయం, వెంకటేశ్వరస్వామి గుడి తదితర శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా గుడిలో భవానీశంకర స్వామికి విశిష్ట పూజలు చేశారు. జ్వాలా తోరణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని కొండకింద శివాలయం, వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, పసుపులేటి దీప, దేవకి సత్యావతి, పోతిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దాసరి మురళీలు ప్రత్యేక పూజలు చేశారు.

హనుమంతునిపాడు: కార్తీక పౌర్ణమి వేడుకలు మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజామునే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. వీరరాపురం త్రిపురసందరి అంబా మల్లేశ్వరి ఆలయం, ముప్పళ్లపాడు, శివాయం, పెద్దగొల్లపల్లి శివాలయం, కొండారెడ్డిపల్లి మల్లేశ్వరి శివాలయం, నందనవనం శివాలయం, ఆనందపురం అగ్రహారం శివాలయం, వెలుగొండపై వెలసిన మల్లప్పచలలోని శివాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాలయాలు కార్తీక దీపాలతో కళకళాడాయి.

టంగుటూరు: కార్తీక సోమవారం సందర్భంగా కొండపి నియోజకవర్గంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. జమ్ములపాలెం గ్రామంలోని పంచముఖేశ్వర స్వామి 1116 శివలింగాల ఆలయంలో భక్తులు పూజలు చేశారు. పసుకుదురు గ్రామంలో పురాతన శివాలయం, టంగుటూరు, పొందూరు శివాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సింగరాయకొండ: కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. పాకల రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్టు మహాలక్ష్మమ్మ ఆలయంలో కార్తీక లక్ష దీపోత్సవం నిర్వహించారు. జ్వాలాతోరణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని శానంపూడి, సోమరాజుపల్లి, కలికవాయ, అయ్యప్పనగర్‌లోని ఆలయాల్లో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కె.ఉప్పలపాడు మల్లికార్జునస్వామి ఆలయంలో.



ప్రత్యేక అలంకరణలో పాకల రామలింగేశ్వరస్వామి

పాకల బీచ్‌కు పోటెత్తిన జనం

పాకల బీచ్‌లో సముద్ర స్నానానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. తీరంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మెరైన్ సీఐ ఆర్ఎస్ కిషోర్‌కుమార్, ఎస్సై టి.శ్రీరామ్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. తీరంలో పాకల మత్స్యకారులు ఏర్పాటు చేసిన సైకత శివలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

నరసింస్వామికి గిరి ప్రదక్షిణ

పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో భక్తులు గిరిప్రదక్షిణ చేశారు. ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు ఆధ్వర్యంలో గుడి మెట్ల వద్ద పూజలు నిర్వహించారు. ప్రతి పౌర్ణమి రోజు గిరి ప్రదక్షిణలో భక్తులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. కె.ఉప్పలపాడులో మల్లికార్జునస్వామి దేవాలయంలో శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

సంగమేశ్వర స్వామి ఆలయంలో..

పొన్నలూరు: మండలంలోని చెన్నిపాడు వద్ద ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సంగమేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిక్కిరిసింది. సంగమేశ్వర స్వామిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు. దేవస్థానం చైర్మన్ బూచిరాజు మాల్యాద్రి, ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎస్సై సాంబశివయ్య తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

జరుగుమల్లి: మండలంలోని దావగూడూరులో చెన్నకేశవస్వామి ఆలయంలో అర్చకుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న మహిళలకు అసౌకర్యం కలగకుండా ఈఓ రజనీకుమారి, ఆలయ చైర్మన్ నేతి వేణుగోపాల్, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

శివనామస్మరణతో మార్మోగిన భైరవకోన

సీఎస్‌పురం (పామూరు): కార్తీకపౌర్ణమితోపాటు కార్తీక సోమవారం ఒకేరోజు కలిసిరావడంతో ప్రముఖ పుణ్యక్షేత్రం భైరకోన భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా అష్టాలయాలలోని ముఖ్యంగా త్రిముఖదుర్గాదేవి, భర్గులేశ్వర, నగరేశ్వర దేవతామూర్తులను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో క్యూలైన్లలో బారులుతీరారు. దేవస్థాన కమిటీ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, ఈవో నర్రా నారాయణరెడ్డిలు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు, క్యూలైన్లు ఏర్పాటుచేశారు. రెడ్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుమారు 8 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు.

ప్రముఖుల పూజలు

భైరవకోన క్షేత్రాన్ని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు కుటుంబసభ్యులు, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు జలపాతాన్ని, దేవతామూర్తులను సందర్శించుకున్నారు. వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు మేకల శ్రీనివాసులు, గుంటక తిరుపతిరెడ్డి, దద్దాల నారాయణ, యం.కస్తూరిరెడ్డి, పీసీపల్లి ఓకేరెడ్డి, పార్టీ మహిళావిభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు తమ్మినేని సుజాతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భైరవకోనలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రా



భైరవకోనలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాబూరావు దంపతులు



చెన్నిపాడులో ప్రత్యేక అలంకరణలో సంగమేశ్వరస్వామి



కుంభాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు



మహాకుంభాభిషేకంలో పాల్గొన్న భక్తులు



కనిగిరిలో ప్రత్యేక పూజల్లో భక్తులు



పామూరు భుజంగేశ్వర ఆలయంలో జ్వాలాతోరణం



పామూరు భుజంగేశ్వర ఆలయంలో..



పాకల తీరంలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



సింగరాయకొండ : చెట్టు మహాలక్ష్మమ్మ ఆలయంలో మహిళల పూజలు



జమ్ములపాలెంలో ప్రత్యేక అలంకరణలో పంచముఖేశ్వరుడు



భైరవకోనలో పూజల్లో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, నాయకులు



పూజల్లో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ..



దావగూడూరులో సామూహిక సత్యన్నారాయణ వ్రతంలో పాల్గొన్న మహిళలు

ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందచేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని పోలవరం సచివాలయం పరిధిలోని గ్రామాల్లో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందచేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హతే ప్రమాణికంగా ప్రతి కుటుంబానికి నవరత్నాల పథకాల లబ్ధిని అందచేసినట్లు వివరించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. మహిళా సాధికారతే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అనేక పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. స్థానికులు రోడ్లు, విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించగా, తక్షణం విద్యుత్ డీఈ, ఎస్ఈలతో మాట్లాడారు. గ్రామంలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాలువ నిర్మాణాలకు తక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి బుక్‌లెట్‌ను అందచేశారు. తొలుత సర్పంచ్ మునగల కోటమ్మ, మునగల బ్రహ్మారెడ్డి, అడివిరెడ్డి, పేరం కొండారెడ్డి, రామిరెడ్డి కొండారెడ్డి, స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుర్రా కు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు సానికొమ్ము రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు ముక్కు బాలసుబ్బారెడ్డి, తిరుమల లక్ష్మయ్య, ఆలూరి అంజనేయులు, చిన్న నాగూరు, బొడ్డు నరసింహా, పేరం వెంకట నర్సారెడ్డి, ఆవుల రామకొండారెడ్డి, కామిరెడ్డి కొండారెడ్డి, అట్లా మాలకొండయ్య, అట్లా అడవి మాలకొండయ్య, బత్తుల మహేష్, కుడుముల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

గుడ్లూరు: బ్యాంకుల ద్వారా పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను ప్రతి నెలా సకాలంలో ,సక్రమంగా చెల్లించాలని ఏపీఎం అశోక్ పేర్కొన్నారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో వీఓఏలకు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మరియమ్మ అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఏపీఎం మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో వివిధ రకాల వ్యాపారులు నిర్వహించుకొని తమ జీవనోపాధులను పెంచుకునేలా వీఓఏలు కృషి చేయాలన్నారు. ప్రతి పొదుపు సంఘం మహిళా సభ్యులు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించుకునేలా చూడాలన్నారు.వీఓఏలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

సింగరాయకొండ: ఎస్సీ వర్గీకరణ బిల్లును కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రావినూతల కోటి మాదిగ డిమాండ్ చేశారు. స్థానికంగా ఓ ప్రైవేట్ రెస్టారెంట్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల పాటు వర్గీకరణను పట్టించుకోకుండా తెలంగాణ ఎన్నికల సమయంలో మాదిగలను మోదీ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి రేణుమాల మాదవ, మండల ఇన్‌చార్జి ఆర్ వెంకటేష్ పాల్గొన్నారు.

రేషన్ సక్రమంగా అందించాలి

పొన్నలూరు: ఇంటింటికీ రేషన్ సరుకులను సక్రమంగా అందించాలని కనిగిరి డివిజన్ ఏఎస్ఓ రవి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రేషన్ షాపు డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏఎస్ఓ మాట్లాడుతూ.. ప్రతి నెలా రేషన్ సరుకులను కేటాయించిన సమయంలోగా పంపిణీ పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, డీటీ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

వెలిగండ్ల: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు మంగళవారం నుంచి డిసెంబర్ 13వ తేదీ వరకు రిజిస్ట్రేషన్లు చేపించుకోవాలని ఎంపీడీఓ టి.సుకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ, సచివాలయ స్థాయి నుంచి ఐదు దశల్లో పోటీలను నిర్వహిస్తామన్నారు. ప్రతి దశలోనూ క్రీడాకరుల ప్రతిభను వెలికితీయడంతో పాటు విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, నగదు పురస్కారాలతో సత్కరిస్తామన్నారు.

ఆర్డీఓ స్పందనకు 9 వినతులు

కనిగిరి రూరల్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనకు 9 వినతులు వచ్చాయి. కనిగిరి మండలం నుంచి 3, కనిగిరి మున్సిపాలిటీ నుంచి 1, హెచ్‌ఎం పాడు 2, వెలిగండ్ల 1, పామూరు 1, సీఎస్‌పురం 1 అర్జీని ఆర్డీఓ పి.జాన్ ఇర్విన్‌కు అందచేశారు. అర్జీలను పరిశీలించిన ఆర్డీఓ జాన్ ఇర్విన్ తక్షణ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. డీఏఓ బసిరెడ్డి జయవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్లు, స్పందన అధికారి రఘురామయ్య అధికారులు పాల్గొన్నారు.

ఆధార్‌లో వివరాలు అప్‌డేట్ చేసుకోవాలి

సింగరాయకొండ: ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే 2011కు ముందు ఆధార్ నమోదు చేసుకున్న వారు తప్పనిసరిగా తమ వివరాలు అప్‌డేట్ చేసుకోవాలని జీఎస్‌డబ్ల్యుఎస్ అధికారి, డీఎల్‌డీఓ ఉషారాణి సూచించారు. మండలంలోని కలికవాయ, కనుమళ్ల గ్రామాల్లో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆమె పాల్గొన్నారు. కలికవాయలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎంపీడీఓ షేక్ జమీఉల్లా, ఎంపీపీ కట్టా శోభారాణి, సర్పంచ్‌లు చిడిపూడి వెంకటరత్నం, మలినేని ఇందిర, అధికారులు పాల్గొన్నారు.

లింగ వివక్షను రూపుమాపాలి

పామూరు: స్త్రీ, పురుష తారతమ్యాలు లేకుండా లింగ వివక్షను రూపుమాపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు, ఏసీ కత్తి కల్యాణ్ అన్నారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏపీఎం రజనీకుమారి అధ్యక్షతన స్థానిక వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో ×జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు, అనంతరం ఎంపీడీఓ కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈఓపీఆర్‌డీ కేఎల్.శ్రీనివాసరావు, ఏపీఎం రజనీకుమారి, హౌసింగ్ ఏఈ బి.రాజమోహన్‌రెడ్డి ఎంఎంఎస్ అధ్యక్షురాలు బీబీజాన్, సీసీలు పాల్గొన్నారు.

కనిగిరి ఎస్సైగా మాధవరావు

కనిగిరి రూరల్: కనిగిరి ఎస్సైగా కె.మాధవరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పీసీపల్లి మండల ఎస్సైగా ఉంటూ కనిగిరి ఇన్‌చార్జి ఎస్సైగా బాధ్యతలు నిర్వహించారు. తాజా ఉత్తర్వులతో కనిగిరి ఎస్సైగా పూర్తి బాధ్యతలు చేపట్టారు. గతంలో కనిగిరి ఎస్సైగా పనిచేసిన దాసరి ప్రసాద్ వీఆర్‌కు వెళ్లారు.

థెరిస్సా సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థికసాయం

కనిగిరి రూరల్: పట్టణంలోని హనీఫ్‌నగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన సయ్యద్ అక్బర్ అలి కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో రూ. 5 వేలు అందచేశారు. అక్బర్ అలి భౌతికాయాన్ని థెరిస్సా సేవా సమితి నాయకులు సందర్శించి నివాళులర్పించారు. థెరిస్సా కమిటీ నాయకులు సయ్యద్ యాసీన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే పీర్ల మస్తాన్‌వలి, చెరుకూరి నారాయణ, సయ్యద్ రసూల్ పాల్గొన్నారు.

వరికూటి సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు

- రూ.2.50 లక్షలతో పనులు ప్రారంభం
- తీరనున్న వాహనదారుల కష్టాలు



రోడ్డు మరమ్మతులను పరిశీలిస్తున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: సాంకేతిక లోపం కారణంగా కొండపి ఫ్లయ్‌ఓవర్ నుంచి టంగుటూరు సెంటర్ వరకు రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు నిత్యం ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను గమనించిన వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సోమవారం తన సొంత నిధులు రూ.2.50 లక్షలతో మరమ్మతు పనులు ప్రారంభించి పర్యవేక్షించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు శ్రమదానంలో పాల్గొని రోడ్డుకు మరమ్మతులు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, పేరూరి కమలాకర్, కొండపి ఏఎంసీ డైరెక్టర్లు కొమ్ము సురేంద్ర, టంగుటూరి రామకష్ణ, చక్కా రాజేశ్వరరావు, సనగర కోటి, గుండపరెడ్డి శ్రీహరిరెడ్డి, లింగారెడ్డి సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ జట్ల ఎంపిక

సింగరాయకొండ: జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో మహిళలు, పురుషుల టెన్నికాయిట్ జట్లను ఎంపిక చేశారు. వీరు డిసెంబర్ రెండో వారంలో శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కార్యదర్శి కె.బాలసుబ్రమ్మణ్యం, శ్రీకాంత్ తెలిపారు. పీడీ కె.శంకరరావు, ఎన్‌టీ ప్రసాద్, వివిధ కాలేజీల పీడీలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

కొండపి(సింగరాయకొండ): ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జేసీ శ్రీనివాసరావు బీఎల్‌ఓలు, తహసీల్దార్లను హెచ్చరించారు. కొండపిలోని ప్రైవేట్ కల్యాణ మండపంలో సోమవారం ఎన్నికల విధులపై నియోజకవర్గ స్థాయిలో బీఎల్‌ఓలతో సమీక్ష నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఈపీ రేషియో బాగానే ఉందని, జెండర్ రేషియో మాత్రం ఎక్కువగా ఉందన్నారు. వాస్తవానికి మహిళల కంటే పురుషుల ఓటర్లు టంగుటూరు, సింగరాయకొండ మండలాల్లో అధికంగా ఉన్నారన్నారు. దీనిపై టంగుటూరు తహసీల్దార్, సిబ్బంది సరైన వివరణ ఇవ్వకపోవడంతో షోకాజ్ నోటీసు జారీ చేశారు. సింగరాయకొండ తహసీల్దార్ సీహెచ్ ఉష వివరణతో సంతృప్తి చెందిన జేసీ.. మరోమారు ముసాయిదా ఓటరు జాబితా తనిఖీ చేయాలని సూచించారు. డిసెంబర్ 9వ తేదీ నాటి జీరో డోర్ నంబర్లు ఉండకూడదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో 2,34,675 మంది ఓటర్లు ఉండగా 2,04,000 మందికి మాత్రమే ఆధార్ అనుసంధానమైందని, 95 శాతం పూర్తి చేయాలని చెప్పారు. సమీక్షలో ఆరు మండలాల తహసీల్దార్లు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి హరిప్రసాద్ సహకారం మరువలేనిది



విద్యార్థిని అభినందిస్తున్న హరిప్రసాద్

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని వెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుడు, పారిశ్రామికవేత్త పోతినేని హరిప్రసాద్ అందించిన సేవలు మరువలేనివని హెచ్‌ఎం డి.భారతి పేర్కొన్నారు. వెన్నూరు ఉన్నత పాఠశాలలో సోమవారం హరిప్రసాద్ అభినందన సభ ఏర్పాటు చేశారు. హెచ్‌ఎం మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి హరిప్రసాద్ రూ.50 లక్షల ఆర్థిక సహకారం అందించారని కొనియాడారు. మరో రూ.1.25 లక్షల ఆర్థిక సాయం అందిస్తారని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ వియ్యంకుడు రామోజు సాంబేష్‌రావు ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రూ.50 వేల నగదు బహుమతులు అందజేశారు. అనంతరం హరిప్రసాద్, సతీమణి సుధను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. దాత హరిప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని, విద్యార్థులు బాగా చదువుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్థంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

కందుకూరు డివిజన్

90102 24456

Office mail : sakshiongads@gmail.com